నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# పెద్దపల్లి

సోమవారం 6 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 6, 2023

PEDDAPALLI

పేజీలు : 12
PAGES




ధర్మారం: బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఈశ్వర్‌ను సన్మానిస్తున్న గంగపుత్ర సంఘం నాయకులు

.. 9లో

## కాంగ్రెస్ వస్తే పథకాలు ఖతమే

• యాభైఏండ్ల పాలనలో చేసిందేమీ లేదు • బీఆర్ఎస్ హయాంలోనే అన్నివర్గాలకు మేలు • తెలంగాణ వచ్చినంకనే ప్రజల జీవితాల్లో వెలుగులు • అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను ఆదరించాలి • కారు ఓటేసి కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలి • నన్ను గెలిపిస్తే గంగపుత్రులకు న్యాయం చేస్తా • ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ • ధర్మారంలో రైతులు, గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనాలు • పలు గ్రామాల్లో ప్రజా ఆశీర్వాదయాత్రలు • గులాబీ పార్టీలోకి కాంగ్రెస్, బీజేపీ నేతలు, మహిళలు




## పేదలకు వరం.. సర్కారు వైద్యం



- స్వరాష్ట్రంలో కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ దవాఖానలు
- అందుబాటులో అత్యాధునిక పరికరాలు.. ఆధునిక సేవలు
- భారీగా పెరిగిన ఓపీలు.. ఫ్రీగా వందకు పైగా పరీక్షలు
- పైసా ఖర్చు లేకుండా అరుదైన శస్త్రచికిత్సలు
- పూర్తి ఉచితంగా లక్షల్లో ఖర్చయ్యే ఆపరేషన్లు
- సగటున నెలలో 50కి పైగానే సర్జరీలు
- ప్రజలకు తప్పుతున్న ఆర్థిక భారం

..మధ్యపేజీలో




సర్కారు దవాఖాన కార్పొరేట్‌ను తలదన్నుతున్నది. ఒకప్పుడు 'నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు..' అనే నానుడిని చెరిపేస్తూ, స్వరాష్ట్రంలో తీసుకున్న చర్యలతో 'పదా పోదాం బిడ్డ.. సర్కారు దవాఖానకు..!' అనేంతగా నమ్మకం పెరిగింది. నాడు అధ్వానంగా మారిన దవాఖానలను బలోపేతం చేయడం, అత్యాధునిక వైద్య పరికరాలు, ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేసి, అపార అనుభవం ఉన్న వైద్య నిపుణులను నియమించడంతో కీలక సేవలన్నీ చేరువయ్యాయి. ప్రైవేట్‌లో లక్షలు పెట్టి చేసే మోకీలు, తుంటి మార్పిడి, శస్త్రచికిత్సలు పూర్తి ఉచితంగా అందుతున్నాయి. ఆనో రెక్టల్ ఫార్మేషన్, డిక్టారేషన్ లాంటి అత్యంత అరుదైన సర్జరీలు, ముక్కు, చెవి, గొంతు విభాగం, గైనకాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, జనరల్ సర్జన్, ప్లాస్టిక్ సర్జరీ, ట్రూమాకేర్ విభాగాల్లో అత్యాధునిక శస్త్రచికిత్సలు ఫ్రీగా జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని నాలుగు జిల్లాల ప్రధాన దవాఖానల్లో ఒక్కో నెలలో 50 నుంచి 60 ఆపరేషన్లు చేస్తుండగా, పేదల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

- పెద్దపల్లి, నవంబర్ 5(నమస్తే తెలంగాణ)



కాల్వశ్రీరాంపూర్: పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## గులాబీ ప్రభంజనం ఖాయం

.. 9లో

- కుట్రలతో బీఆర్ఎస్ గెలుపును అడ్డుకోలేరు
- అభివృద్ధి ఎవరిదో.. అరాచకం ఎవరిదో ఆలోచించాలి
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- పార్టీలో యువకుల చేరిక



జ్యోతినగర్: శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, రామగుండం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటిని సన్మానిస్తున్న ముదిరాజ్ మహిళలు

## ముదిరాజ్‌లకు సముచిత గౌరవం

• సంక్షేమ పథకాలతో వెలుగులు నింపింది సీఎం కేసీఆరే • రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ • రామగుండంలో ముదిరాజ్‌ల ఆత్మీయ సమ్మేళనం • హాజరైన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్

.. 11లో

మంథని: ముత్తారం మాజీ వైస్ ఎంపీపీ శ్రీమల్ల తిరుమల్‌కు కండువా కప్పుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్



## కారు జోరు.. కాంగ్రెస్ కుదేలు

.. 11లో

- హస్తం పార్టీని వీడుతున్న ముఖ్యనేతలు • గులాబీ పార్టీలోకి జోరుగా చేరికలు • రోజురోజుకూ పెరుగుతున్న బీఆర్ఎస్ బలం
- మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు సబ్బండవర్గాల మద్దతు